
బ్రెవర్ వీథిలో ట్రీస్లగర్ అనే వాడు ఒకడు వుండే వాడు. అతని ముఖంలో ఏమీ ప్రత్యేకత వుండేది కాదు. అలాంటి వాళ్ళని మనం ఎప్పుడూ చూస్తూనే వుంటాం. అలాటి ముఖాలు ఎప్పుడూ కనబడ్తూనే వుంటాయి — సమూహం ముఖాలు. అలాటి ముఖం వున్నవాళ్ళని గుర్తుపెట్టుకోడం కష్టం.

# ట్రీస్లగర్ అనే అతని కథ





జర్మన్ మూలం: హెర్మన్ హెస్

అనువాదం: **వనమాలి...**

అలాటి ముఖం వున్నవాళ్ళకి వుండే లక్షణాలన్నీ ట్రీస్లగర్ కి వుండేవి. అలాటివాళ్ళు చేసే పనులన్నీ అతను చేసేవాడు. అతను తెలివైనవాడు కాదు, తెలివిలేని వాడు కూడా కాదు.

అతనికి ఆస్తిపాస్తులంటే చాలా ఇష్టం. మంచి బట్టలు తొడుక్కునేవాడు. చాలా మందికి మల్లే భయస్తుడు. అతడు చేసే పనిశిక్ష అంటే వుండే భయం మీద, నిషేధాల మీద ఆధారపడినంతగా ఉద్రేకం మీదకాని, ఆవేశం మీదకాని ఆధారపడి వుండేవి కాదు. అతని ప్రవర్తన గౌరవంగా వుండేది. మొత్తానికి అతను చాలా సాధారణమైన మనిషి. అతను తనని తను చాలా ప్రేమించుకునేవాడు. అందరి లాగే అతను తనకి ఒక ప్రత్యేకమైన వ్యక్తిత్వం వుంది అని నమ్మేవాడు. నిజానికి అతను సామూహిక మనిషికి ఒక ఉదాహరణ మాత్రమే. కాని అందరి మాదిరే అతను కూడా ప్రపంచానికి అంతటికీ తనే కేంద్రం అని నమ్మేవాడు. ఈ విషయంలో అతనికి ఎలాటి సందేహాలు వుండేవి కావు. తన నమ్మకాన్ని ప్రశ్నించే సంఘటనలు ఎప్పుడైనా తారసిల్లితే కళ్ళు గట్టిగా మూసుకునేవాడు.




మోడర్న్ మనిషి కనక అతనికి డబ్బుతోబాటు ఇంకో విషయం అంటే కూడా చాలా గౌరవం వుండేది. అది ఏమిటంటే విజ్ఞానశాస్త్రం. నిజంగా విజ్ఞానశాస్త్రం అంటే అతనికి ఏమీ తెలియదు. విజ్ఞాన శాస్త్రం అంటే స్టాటిస్టిక్స్, బాక్టీరియాలకు సంబం ధించిన విషయాలు అని నమ్మేవాడు. ప్రభుత్వం విజ్ఞానం కోసం ఎంత డబ్బు ఖర్చు చేస్తోంది కూడా అతనికి బాగా తెలుసు. ముఖ్యంగా క్యాన్సర్ పరిశోధనలు అంటే అతనికి చాలా భయభక్తులుండేవి. అతని తండ్రి క్యాన్సర్ వ్యాధివల్ల చనిపోయాడు. రోజురోజుకీ అభివృద్ధి చెందుతున్న వైద్య శాస్త్రం అతనికి కూడా అదే దుర్గతి పట్టకుండా కాపాడు తుంది అని అతను నమ్మేవాడు.

తన తాహతుకు మించి ఖరీదయ్యేటటువంటి బట్టలు వేసుకోవటానికి అతను చాలా తాపత్రయ పడేవాడు. ఎప్పుడూ ఆ సంవత్సరం ఫ్యాషన్‌కి సంబంధించిన బట్టలే తొడిగేవాడు. ఆ రుతువుకి, నెలకి సంబంధించిన ఫ్యాషన్లకి చెందిన బట్టలు కొనడం అతనికి చాలా కష్టం అయ్యేది. అంచేత ఆ ఫ్యాషన్లని విమర్శించేవాడు. అతడికి నిజాయితీ అంటే ప్రాణం. అంచేత తన స్నేహితుల దగ్గర, వాళ్ళ ఇళ్ళల్లో ప్రభుత్వాన్ని, శాసనాల్ని దుయ్యబట్టేవాడు. ఇంత సేపు అతని గురించి చెప్పటం నాకిష్టం లేదు. కానీ అతను చాలా ఆకర్షణీయంగా వుండేవాడు. అతని ఆశయాలకీ, ఆశలకీ వ్యతిరేకంగా అతను చాలా చిన్న వయసులో చనిపోయాడు. అతని చావు మాకు తీరని లోటుగా మారింది.

పాపం అతను మా వూరికి వచ్చిన కొత్తల్లో ఓ ఆదివారం సరదాగా గడపాలని అనుకున్నాడు. అప్పటికి అతనికి ఇంకా ఎవరూ స్నేహితులూ, పరిచయాలు ఏర్పడలేదు. అతను ఏదో ఒక క్లబ్‌లోనో, అసోసి యేషన్‌లోనో చేరి వుండొచ్చు. కానీ ఏది మంచిదో తెలీక సందిగ్ధం వల్ల ఇంకా దేంట్లోనూ చేరలేదు. అది చాలా అపాయకరమైన విషయానికి దారితీసింది. ఒంటరిగా వుండడం మంచిది కాదు.

మా వూర్లో చూడదగ్గ విషయాలు ఏమిటో అతను నలుగుర్నీ అడిగి తెలుసుకున్నాడు. మ్యూజియం, జూ ఈ రెంటినీ చూడాలని నిర్ణయించు కున్నాడు. మ్యూజి యంను ఆదివారాలు మధ్యాహ్నం ఒంటి గంటవరకూ

RADEUS PE L 4-88




ARTIFICIALLY FLAVOURED CONTAINS NO FRUIT JUICE OR FRUIT PULP

®THE REGISTERED TRADEMARK OF PARLE (EXPORTS) PVT. LTD., BOMBAY

టిక్కెట్లు కొనకుండా చూడొచ్చు. కాని ఆదివారాలు మధ్యాహ్నం ఒంటి గంట తరువాత టిక్కెట్లని సగం ధరకు కొని చూడవచ్చు.

అతను ఇష్టపడి కొనుక్కున్న ఓ కొత్త సూటు వేసుకొని ఆ ఆదివారం ఉదయం మ్యూజియంకి వెళ్ళాడు. వెంట తన ఎర్రరంగు చేతికర్రను తీసు కెళ్ళాడు. ఆ కర్రని చేత్తో పట్టుకుంటే అతను చాలా గంభీరంగా కనిపిస్తున్నాడు. కానీ, మ్యూజియం దగ్గర జవాను ఆ కర్రని లోపలికి తీసుకెళ్ళడానికి వీలు లేదని, దాన్ని బయటే వదిలివెళ్ళాలని చెప్పాడు. ట్రేగ్లర్ దాన్ని బయటే వదిలి వెళ్ళాల్సొచ్చింది.

పెద్దపెద్ద గదుల్లో ట్రేగ్లర్ రకరకాలైన విశేషాలను చూసి ఆనందించాడు. అవన్నీ విజ్ఞానశాస్త్రం సాధించిన ఘన విజయాలు — తుప్పుపట్టిన తాళం బుర్రలు, తెగి తుప్పుపట్టినటువంటి మెడ గొలుసులు మొదలైనవాటిని జాగ్రత్తగా గాజు కేసుల్లో భద్రపరిచి వాటిమీద లేబుల్స్ అతికించారు. ఆ పనికి రాని వస్తువులకి ఈ లేబుల్స్‌వల్ల ఎక్కడలేని ప్రాముఖ్యత ఏర్పడింది. విజ్ఞానశాస్త్రం ఇలాంటి వస్తువుల విషయాల్ని గురించి ఆలోచించడం, వాటిని వర్ణించడం చాలా అద్భుతంగా అనిపించింది ట్రేగ్లర్‌కి. విజ్ఞానశాస్త్రం త్వరలోనే క్యాన్సర్‌కి మందు కనుక్కొని తీరుతుంది, చావుని భూమ్మీదనుండి తరిమేస్తుంది. దాంట్లో సందేహం ఏదీ కనపడలేదు అతనికి.

రెండో గదిలో అతనికి ఓ బీరువా కనిపించింది. దాని గాజు తలుపుల్లో తన ప్రతిబింబం ఎంతో స్పష్టంగా, అందంగా కనిపించింది — ఓ నిముషం సేపు అతను అలాగే తన సూటుని, క్రాపుని, కాలర్‌ని, ప్యాంటు ఇస్త్రీ మడతల్ని, టై ముడిని పరీక్షగా చూసుకున్నాడు. తర్వాత తృప్తిగా ఓ నిట్టూర్పు వదిలి పురాతనమైనటువంటి చెక్క వస్తువుల మీదికి తన ఆసక్తిని మళ్ళించాడు. 'మొరటువాళ్ళే అయినా కూడా చాలా కష్టపడ్డారు ఈ వడ్రంగి వాళ్ళు' అనుకున్నాడు మనసులో. తర్వాత ఓ దంతంతో తయారుచేసిన గడియారం కనిపించింది. గంట కొట్టినప్పుడల్లా ఆ గడియారంలో ఓ బొమ్మ నాట్యం చేస్తోంది. దాన్ని కూడా అతను ఎంతో ఓపికతో చూశాడు. తర్వాత నిసుగెయ్యడం మొదలు పెట్టింది. జేబులోంచి పదేపదే ఒక బంగారు గడి యారం తీసి గంట చూడసాగాడు. ఆ గడియారం స్వర్గస్థుడైన తండ్రిది. ఇంకా భోజనం టైం అవ లేదు.

ఇంకో గదిలోకి వెళ్ళాక అతని ఆసక్తి మళ్ళీ మేల్కొసాగింది. ఆ గదినిండా మధ్య యుగానికి సంబంధించిన మూఢ నమ్మకాలలో, చేతబడి వగైరా లలో ఉపయోగించే సామానులు ప్రదర్శింపబడ్డాయి — తాయెత్తులు, దయ్యాలను పట్టుకునే సామగ్రి, మంత్రాల పుస్తకాలు వగైరాలు. ఇంకో మూల బంగారం చేసే పరికరాలు కనిపించాయి — మూసలు, కల్వాలు, తమాషా ఆకారంలో వుండే పాత్రలు, ఎండబెట్టిన పంది మూత్రాశయాలు, కొలిమితిత్తులు ఇత్యాదులు. ఈ వస్తువుల దగ్గరికి పోనీకుండా చుట్టూతా ఓ తాడు



కళాభారతి నెల్లూరు తృతీయ వార్షికోత్సవాల సందర్భంగా నాట్య ప్రదర్శన ఇచ్చిన మాస్టర్ సంజయ్‌ను మొమెంటోతో సత్కరిస్తున్న కూచిపూడి నర్తకి మద్దాలి మహతి

## బి.ఎన్. భాషితాలు

వాస్తుశిల్పి బి.ఎన్.రెడ్డి

### అద్దాల మేడలు

అద్దాల మేడలు — రంగుల గోడలు
అభివృద్ధికి గీటురాళ్ళు కావు
మనిషిలో నైతిక విలువలు పెరగాలి
సమాజంలో సుఖశాంతులు వెలకొనాలి—





### పొగడ్త

పొగిడేవాడిని జాగ్రత్తగా కనిపెట్టు
అరచేతిలో వైకుంఠం చూపిస్తాడు
అరనిమిషంలో అందలం ఎక్కిస్తాడు
ఖాళీ విస్తరిని మాత్రమే వడ్డిస్తాడు—

### రాజకీయం


రాజకీయమనేది ఒక గొప్ప కళ
సంపన్నుల మంచి నోట్లు రాబట్టాలి
ప్రజల మంచి ఓట్లు రాబట్టాలి
సీటు కాపాడుకొనుటకు ఎన్నో వేషాలు
వేయాలి—



పెట్టబడి వుంది. ఓ బోర్డుమీద 'వస్తువుల్ని తాకరాదు' అని వ్రాసి వుంది. కానీ అలాటి బోర్డుల్ని ఎవరు చదువుతారు? అంతే కాకుండా ట్వీగ్లర్ ఆ గదిలో ఒక్కడే వున్నాడు.

ట్వీగ్లర్ తాడుమీదుగా చెయ్యి చాపి వస్తువుల్ని అన్నిటినీ తాకసాగాడు. ఆ కాలం గురించి, ఆ కాలానికి సంబంధించిన మూఢ నమ్మకాల్ని గురించి అతను విన్నాడు, చదివాడు కూడా. ఆ కాలం ప్రజలు అలాటి పిచ్చి చేష్టలతో కాలం ఎలా దుర్వినియోగం చేసేవాళ్ళో అతనికి అర్థం కాలేదు. అసలు ప్రభుత్వం అలాటి పిచ్చి పనుల్ని ఎంచేత నిషేధించలేదో! కనీసం బంగారం తయారుచెయ్యడానికి ప్రయత్నించిన 'రస వాదాన్ని' క్షమించవచ్చు. ఇప్పటి మన రసాయన శాస్త్రం దాంట్లోంచే కదా పుట్టింది. ఈ శాస్త్రమే కాని లేకపోతే ఆస్ప్రో మాత్రలు, గ్యాస్ బాంబులు వుండేవి కావు.

పరధ్యానంగా ట్వీగ్లర్ ఓ చిన్న గుళికను, ఓ మాత్ర అంతది చేతిలోకి తీసుకుని చూస్తున్నాడు. సరిగ్గా అదే




సమయానికి అతని వెనక అడుగుల చప్పుడు వినిపించింది. వెనక్కు తిరిగి చూస్తే ఇంకో మనిషి కనిపించాడు. ట్వీగ్లర్ వెంటనే ఆ గుళికను కనపడనీకుండా చెయ్యి మూసేశాడు. తర్వాత ఏం చెయ్యాలో తోచక దాన్ని కోటు జేబులోకి జార విడిచాడు.

మ్యూజియం వదిలి రోడ్డుమీదికి వచ్చింతరువాత కానీ మళ్ళీ అతనికి ఆ గుళిక విషయం గుర్తు రాలేదు. దాన్ని జేబులోంచి తీసి విసిరేద్దామను కున్నాడు. కాని అనాలోచితంగా వాసన చూశాడు. దానికి ఓ తమాషా అయినటువంటి వాసన వుంది. అతనికి దాన్ని పారేయడానికి మనసు ఒప్పక మళ్ళీ జేబులో వేసుకున్నాడు.

ఒక హోటల్లోకి వెళ్ళి భోజనం ఆర్డర్ చేసి న్యూస్ పేపర్లోకి ముక్కు దూర్చి కూర్చున్నాడు. రకరకాల మనుషులు హోటల్లోకి వస్తూ పోతూ వున్నారు. వాళ్ళు తొడుక్కున్న బట్టల్ని బట్టి ట్వీగ్లర్ కొందరికేసి గౌరవంగాను, కొందరికేసి గర్వంగానూ మీసముడి సవరించుకుంటూ చూస్తున్నాడు. భోజనం రావటానికి ఇంకా మైళ్ళ పట్టేలా వుంది. అంచేత మ్యూజియం లోంచి దొంగిలించిన ఆ గుళికని మళ్ళీ జేబులోంచి బయటికి తీసి వాసనచూశాడు. చూపుడు వేలి గోటితో దాన్ని గోకాడు. ఓ పిల్ల తరహా కోరికకు లొంగిపోయి దాన్ని నోట్లో పెట్టుకున్నాడు. అది వెంటనే నోట్లో కరిగిపోయింది. ఎలాటి అరుచి లేక పోవటంవల్ల వెంటనే ఓ గుక్క బియర్ తాగాడు. భోజనం వచ్చింది — తినేశాడు.

అతను మళ్ళీ రెండు గంట్లకు జూ ముందు ట్రామ్ లోంచి దిగి ఆదివారం కన్సెషన్ టికెట్ కొన్నాడు.

ట్వీగ్లర్ సంతోషంగా కోతులుండే ప్రదేశానికి వెళ్ళి ఓ చింపాంజీల బోనుముందు నిలబడ్డాడు. ఓ పెద్ద చింపాంజీ అతనివేపు ఆదరంగా చూసి, "బాగు న్నావా సోదరా?" అంది.

అవమానం, భయం, ఆశ్చర్యం మూడు అతన్ని కలవరపెట్టాయి. వెంటనే అతను దూరంగా నడిచి పోసాగాడు. అలా అతను పోతూవుంటే ఆ చింపాంజీ "ఏమి చూసుకుని వీడు ఇలా విర్రవీగి పోతు న్నాడు?" అని అతన్ని తిట్టుకోవడం వినిపించింది.

ట్వీగ్లర్ త్వరత్వరగా పొడుగుతోకలు వుండే బోను దగ్గరకు వెళ్ళాడు. ఆ బోనులో కోతులు అతన్ని చూడగానే డాన్స్‌చేసి గట్టిగా అరుస్తూ, "మాకు వెక్కిర పెట్టు నేస్తం" అన్నాయి. అతని దగ్గర వెక్కిర లేదు అనే విషయం గ్రహించాక అతన్ని వెక్కిరించి దుర్భాషలాడాయి.

అది భరించలేక అతను జింకలు, దుప్పలు వుండే చోటికి వెళ్ళాడు వీటి ప్రవర్తన ఏమైనా బాగుం టుందేమో చూద్దామని.

బోను కటకటాల దగ్గర ఓ పెద్ద దుప్పి నిలబడి వుంది. అది ట్వీగ్లర్‌ని తన గంభీరమైన కళ్ళతో చూసింది. ట్వీగ్లర్‌కి అది ఏమి చెప్పాలనుకుంటూందో అర్థమైపోయింది. మ్యూజియంలో దొంగిలించిన ఆ గుళికను మింగినప్పటినుంచి అతనికి జంతువుల భాష అర్థమైపోతోంది. ఆ దుప్పి తన కళ్ళతో ట్వీగ్లర్ పట్ల తనకువుండే ఏహ్యాన్నంతా స్పష్టంగా వ్యక్తపరిచింది. ట్వీగ్లర్ తలమీద టోపీ, చేతికర్ర, గడియారం, వంటిమీద సూటు ఇవన్నీ వున్నా కూడా అతను ఒక చీడపురుగులాటివాడు అనే విషయాన్ని అది తన కళ్ళతో స్పష్టంగా చెప్పింది.

ఆ దుప్పి దగ్గర్నించి అతను అడివి గొర్రెల దగ్గరికి, ఒంటెల దగ్గరికి, అడవి పందుల దగ్గరికి, ఎలుగుబంట్ల దగ్గరికి వెళ్ళాడు. అవన్నీ అతడిని అవమానపర్చలేదు. కానీ చిన్నచూపు చూశాయి. వాటి మాటలు వింటే అవి మనుషుల గూర్చి ఏమనుకునేది అతనికి తెలిసింది. ముఖ్యంగా అవి ఈ వికారమైన గబ్బు కొడుతున్న రెండుకాళ్ళ జీవులు బోను విడిచి ప్రపంచంలో తిర గ్గలగడం చాలా విచారకరమైన విషయంగా భావిస్తున్నాయి.

ట్వీగ్లర్ ఓ సింహం తన పిల్లతో చెప్తున్న మాటలు విన్నాడు. ఆ మాటలనిండా ఎంతో జ్ఞానం, గౌరవం కనపడ్డాయి. అలాటి సంభాషణ మనుషుల్లో చాలా అరుదుగా వినిపిస్తుంది. ఓ చిరుతపులి తన తీవ్రమైన గొంతుతో ట్వీగ్లర్ పట్ల తన అభిప్రాయాన్ని ఎంతో నిక్కచ్చిగా వ్యక్తం చేయడం కూడా విన్నాడు. ఇంకో సింహం కళ్ళల్లోకి చూస్తే అర్థం అయ్యింది — ఏ మానవ సంచారం, బోనులు లేని అరణ్యాల్లో ఎంత అందం, హాయి ఉన్నాయో. ఓ డేగ ఒక ఎండిపోయిన కొమ్మమీద కూర్చుని విచారంగా, గర్వంగా దేన్ని గురించో ఆలోచిస్తోంది. పాలపిట్టలు వాటి ఖైదుని ఎంతో వైరాగ్యంతో, చమత్కారంతో గడుపుతూ కనిపించాయి.

ట్వీగ్లర్‌కి దిక్కుతోచలేదు. తన ఊహలు, అభిప్రాయాలు ధ్వంసం అయి అతను మళ్ళీ మనుషుల్ని చేరుకున్నాడు. అతన్ని ఓదార్చే ఒక్క మాటైనా విన డానికి, తన భయాన్ని, నిస్సహాయతని, సందేహాల్ని ఎవరితో అయినా చెప్పకోవటానికి అతను చాలాసేపు ఆ హోటల్లో సరైన మనుషులకోసం వెతికాడు. అక్కడ వున్న చాలా మంది మనుషుల్ని, వాళ్ళ చేష్టల్ని పరీక్షగా చూశాడు. కాని, వాళ్ళెవళ్ళల్లో కూడా అతనికి ఆత్మాభిమానం, ఠీవి, రాచరికం ఇలాటివి ఏవీ కనపడలేదు.

అతను చాలా నిరుత్సాహపడ్డాడు. అతనికి గొంతులు పదాలు వినపడ్డాయి. మనుషుల కదలికలు, చేష్టలు, చూపులు అన్నిట్నీ అతను జంతువుల కళ్ళతో చూడ సాగాడు. మనుషుల ప్రవర్తనలో ఎంతో నటన, మోసం, నైతిక పతనం కనిపించాయి. వాళ్ళు అతనికి ఎన్నో వికారమైన పశు లక్షణాలతో కూడుకున్న జీవుల గుంపులా కనపడ్డారు.

దిక్కుతోచక ట్వీగ్లర్ అటూ ఇటూ తిరిగాడు. అతనికి విపరీతమైన సిగ్గేసింది. చేతి గ్లౌజ్‌ని తీసి విసిరేశాడు. అంతకుముందే చేతికర్రని పొదల్లోకి విసిరేశాడు. కానీ అతను తన టోపీని, టైని, బూట్లని కూడా విసిరేసి రొప్పుతూ రొప్పుతూ ఏడుస్తూ దుప్పలు వున్నటువంటి బోను కటకటాల్ని గట్టిగా వాటేసు కుంటే ప్రజలంతా దాన్ని వింతగా చూడసాగారు. అక్కడి పోలీసులు అతన్ని పట్టుకుని పిచ్చి ఆస్పత్రిలో చేర్పారు. ●